ఆస్తిపన్ను బకాయిలు చెల్లించండి

మలక్ పేట, మార్చి 9: ఆస్తి పన్ను బకాయిలపై వన్ టైం సెటిల్మెంట్ కింద ప్రభుత్వం 90 శాతం వడ్డీని మాఫీ చేస్తూ జీవో జారీ చేసిందని సర్కిల్-6 డిప్యూటీ కమిషనర్ జయంత్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 31 వరకు గడువు ఉన్నదని సర్కిల్-6 పరిధిలోని ప్రజలంతా ఈ అవకాశాన్ని వినియోగించుకుని ఆస్తి పన్ను బకాయిలు చెల్లించాలని ఆయన సూచించారు.

దశలవారీగా అభివృద్ధి పనులు చేపడుతాం

మల్లాపూర్, మార్చి 9 : మీర్‌పేట్ హెచ్‌బీకాలనీడివిజన్ పరిధిలోని కాలనీల్లో దశలవారీగా అభివృద్ధి పనులను చేపడుతున్నట్లు కార్పొరేటర్ జే. ప్రభుదాస్ అన్నారు. ఆదివారం ఆయన డివిజన్ పరిధిలోని కృష్ణానగర్ కాలనీలో పర్యటించి పలు సమస్యలను కాలనీవాసులను అడిగి తెలుసుకున్నారు. కాలనీ అధ్యక్షుడు మల్లారెడ్డి, కార్యదర్శి దేవరాజ్, ప్రభాకర్ రెడ్డి, కృష్ణారెడ్డి, బ్రహ్మాచారి, ఎంఎస్ఎన్ మూర్తి, శ్రీనివాస్, జయమ్మ, సుజాత, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

అలరించిన నాట్యప్రదర్శన

కొండాపూర్, మార్చి 9 : వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా ఒడిసీ, భరతనాట్య ప్రదర్శనలు అలరించాయి.బెంగళూరు నుంచి విచ్చేసిన ఒడిసీ గురువులు డాక్టర్ మనసి పాండ్య రఘునందన్ తన శిష్యురాలు సంహితతో కలిసి పంచదేవి కృతి, పల్లవి, బాటు, దుర్గ, మోక్షం అంశాలను, వైదేహి సుభాష్ శిష్యబృందం భరతనాట్య ప్రదర్శనలో సకలగణాధిపతి, పుష్పాంజలి, నటేశకౌతం, పిబరే రామ రసం, కీర్తన, తిల్లాన అంశాలను మనస్విని, మోక్షిత, మీనాక్షి, పావిక, నిహారిక, ఆవిజ్ఞ, హరిణి, కార్తీక ప్రదర్శించి మెప్పించారు.

ఆడబిడ్డలను సమానంగా ప్రోత్సహించాలి

● ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి

ఎల్బీనగర్, మార్చి 9 : సమాజంలో మహిళలు పురుషులతో సమానంగా అన్ని రంగాల్లో రాణిస్తున్నారని ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని చైతన్యపురి డివిజన్ పరిధి న్యూ దిల్‌సుఖ్‌నగర్ కమ్యూనిటీ హాల్‌లో ఆదివారం నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడారు. మహిళల సమానత్వం ఇంటి నుంచే మొదలు పెట్టాలన్నారు. తల్లిదండ్రులు మగపిల్లలతో పాటు ఆడబిడ్డలను సమానంగా ప్రోత్సహించినప్పుడే సమానత్వం వస్తుందన్నారు. అనంతరం ఎమ్మెల్యే పలువురు మహిళలను సన్మానించారు. కార్యక్రమంలో డివిజన్ యువజన నాయకుడు చంద్రశేఖర్‌రెడ్డి, కాలనీ అధ్యక్షుడు రాజేశ్వర్, వరప్రసాద్, జనరల్ సెక్రటరీ రోజాపద్మిని, వైస్ ప్రెసిడెంట్ సుష్మిత, నాయకులు శోభారాణి, పావని, కవిత తదితరులు పాల్గొన్నారు.

గడ్డిఅన్నారం డివిజన్‌లో..

మాజీ కార్పొరేట్ భవానీప్రవీణ్ ఆధ్వర్యంలో గడ్డిఅన్నారం డివిజన్‌లో మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. మహిళా అధ్యక్షురాలు మల్లిక, కర్మన్‌ఘాట్ టెంపుల్ మాజీ డైరెక్టర్ శైలజ, సీనియర్ నాయకురాలు విజయలక్ష్మి, అరుంధతి, లక్ష్మి, పరమేశ్వరి, వాణి, అరుణ, హసీనా, వరలక్ష్మి, ఉమ, నాగమణి, నిరంజన్, ఉష, స్వప్న పాల్గొన్నారు.

పార్కులతోపాటు క్రీడా స్థలాలకు ప్రాధాన్యం : ఎమ్మెల్యే

వనస్థలిపురం : నియోజకవర్గంలో పార్కులతోపాటు క్రీడా స్థలాల అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తున్నామని ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి అన్నారు. వనస్థలిపురం ఫేస్-2 గ్రౌండ్‌లో పార్క్ కావాలని కొందరు, ప్లే గ్రౌండ్ కావాలని మరికొందరు అడుగుతుండటంతో ఆదివారం ఎమ్మెల్యే కాలనీవాసులు, యువతతో సమావేశమయ్యారు. క్రీడా మైదానంలో రాత్రిపూట మద్యం సేవిస్తూ ఇబ్బంది కలిగిస్తున్నారని కాలనీవాసులు పేర్కొన్నారు. పార్కు నిర్మించి అభివృద్ధి చేయాలని ఎమ్మెల్యేకు విజ్ఞప్తి చేశారు. కాగా యువత తమకు క్రీడా స్థలం కావాలని కోరారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గ్రౌండ్ సమీపంలో మూడు పార్కులున్నాయన్నారు. వాటిని ఉపయోగించుకోవాలన్నారు. యువత ఆడేందుకు స్థలం లేనందున ఇక్కడే ప్లే గ్రౌండ్ నిర్మించాలని నిర్ణయించామని, అందరూ సహకరించాలని కోరారు. ఖాళీ స్థలంలో మద్యం సేవిస్తే ఎంతటివారైనా ఉపేక్షించబోమని ఎమ్మెల్యే హెచ్చరించారు. అలాగే మహిళల కోసం క్రికెట్ నెట్ ఏర్పాటు చేస్తామని, కొంతమేర వాకింగ్ ట్రాక్ నిర్మిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో వనస్థలిపురం మాజీ కార్పొరేటర్ జిట్టా రాజశేఖర్‌రెడ్డి, డివిజన్ అధ్యక్షుడు చింతల రవికుమార్, సంజయ్‌కుమార్, శివశంకర్, రామ్మోహన్, కాలనీవాసులు జగదీశ్, ప్రవీణ్, అశోక్‌కుమార్ గౌడ్, బీరప్ప, శోభ, అనూప్‌కుమార్, యవకులు పాల్గొన్నారు.

మహిళా దినోత్సవ వేడుకల్లో మాట్లాడుతున్న ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి

వనస్థలిపురం : కాలనీవాసుల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలి

● మాలల ఐక్యవేదిక వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు బేర బాలకిషన్



ఎస్సీ హాస్టల్స్ విద్యార్థుల స్పోర్ట్స్‌మీట్‌ను ప్రారంభించి మాట్లాడుతున్న మాలల ఐక్యవేదిక వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు బేర బాలకిషన్

ఆర్కేపురం, మార్చి 9: సరూర్‌నగర్ మీఎం హోమ్ రెసిడెన్షియల్ స్కూల్ మైదానంలో ఎస్సీ హాస్టల్స్ ఆర్గనైజేషన్ అధ్యక్షుడు కుమార్ ఆధ్వర్యంలో ఆదివారం హైదరాబాద్ జిల్లా ఎస్సీ హాస్టల్స్ విద్యార్థులకు స్పోర్ట్స్ మీట్ నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర మాలల ఐక్యవేదిక వ్యవస్థాపక అధ్యక్షుడు బేర బాలకిషన్ ముఖ్యఅతిథిగా హాజరై స్పోర్ట్స్ మీట్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా బాలకిషన్ మాట్లాడుతూ.. రాష్ట్రప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రీడాపోటీల్లో సాంఘిక, సంక్షేమ హాస్టల్ విద్యార్థులు తమ ప్రతిభను చాటాలన్నారు. క్రీడల్లో గెలుపోటములు సహజమని, ఆటలతో స్నేహబంధం పెంపొందుతుందన్నారు. భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సాధించి పెట్టిన హక్కులను నేటి విద్యార్థులు, యువకులు ఉపయోగించుకోని అభివృద్ధిలోకి రావాలని ఆకాంక్షించారు. విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలని ఆయన సూచించారు.

కార్యక్రమంలో బీసీ నాయకులు. సత్యనారాయణగౌడ్ ,హైదరాబాద్ నగరంలోని సాంఘిక సంక్షేమ హాస్టళ్ల విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

అంబేద్కర్ విగ్రహం వద్ద ప్రతిజ్ఞ దివస్

రవీంద్రభారతి, మార్చి9 :తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ చిమ శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి పట్లోల సురేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం అంబేద్కర్ విగ్రహం ఎదుట ప్రతిజ్ఞ దివస్‌ను నిర్వహించారు. రాష్ట్రంలోని 33 జిల్లాల నుంచి ఉద్యమకారులు హాజరై ప్రతిజ్ఞ చేశారు. అనంతరం డాక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ.. తెలంగాణ ఉద్యమకారులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపరిచిన హామీలపై ఈ నెలలో జరిగే అసెంబ్లీ సమావేశాల్లో స్పష్టమైన ప్రకటన చేయాలన్నారు. ఉద్యమకారుల గుర్తింపు కోసం కమిటీ వేసి గుర్తింపు కార్డులను జారీచేయాలన్నారు. ఉద్యమకారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలన్నారు. ఎన్నికల్లో ఉద్యమకారులకు ఇచ్చిన హామీ ప్రకారం ప్రతి ఒక్కరికి 250 గజాల ఇంటి స్థలం, ఫెన్సన్‌ను వెంటనే అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వీరస్వామి, కొండ స్వామి, ఐలయ్యయాదవ్, అర్కే భూపాల్, జగన్‌యాదవ్, ప్రభాకర్‌రావు, తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ విగ్రహం వద్ద ప్రతిజ్ఞ దివస్‌ను పాటిస్తున్న తెలంగాణ ఉద్యమకారుల ఫోరం అధ్యక్షుడు డాక్టర్ శ్రీనివాస్, తదితరులు

గ్రామ గ్రామాన సమరభేరి సభలు : ఎంపీ

కాచిగూడ, మార్చి 9: బీసీల సమస్యల పరిష్కారానికి తెలంగాణలోని గ్రామ గ్రామాన సమరభేరి సభలను నిర్వహించనున్నట్లు బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు ఆర్. కృష్ణయ్య అన్నారు. బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర బీసీ మహిళా సంఘం ప్రధాన కార్యదర్శిగా ఎల్.శ్రావణిని నియమిస్తూ నియమక పత్రాన్ని అందజేశారు. ముఖ్యఅతిథిగా ఆర్.కృష్ణయ్య హాజరై మాట్లాడుతూ ..బీసీలకు 42 శాతం పెంచిన రిజర్వేషన్లకు అసెంబ్లీలో ఆమోదించి కేంద్రానికి పంపించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రానున్న రోజుల్లో దేశంలో బీసీ విప్లవం తప్పదని పేర్కొన్నారు.

ఆటోలో మరిచిన హ్యాండ్‌బ్యాగ్ అప్పగింత

● బ్యాగ్‌లో నగలు, నగదు అందజేసిన హయత్‌నగర్ పోలీసులు

హయత్‌నగర్, మార్చి 9 : భార్యాభర్తలు ఆటోలో మర్చిపోయిన హ్యాండ్‌బ్యాగ్‌లో విలువైన బంగారు నగలు, నగదును తిరిగి వారికి అప్పగించిన సంఘటన హయత్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఆదివారం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. వీరసత్య మల్లేశ్, భార్య శ్రీసూక్మతో కలిసి ఆంధ్రప్రదేశ్ నుంచి హయత్‌నగర్ సూర్యనగర్‌లో ఉండే స్నేహితుడు శరత్ చంద్ర ఇంటికి బయల్దేరారు. హయత్‌నగర్‌లోని బజాజ్ ఎలక్ట్రానిక్స్ వద్ద బస్సు దిగి లోకల్ ఆటోలో సూర్యనగర్‌కు వెళ్లారు. అక్కడికి చేరుకున్న వారు ఆటోలో హ్యాండ్‌బ్యాగ్ మర్చిపోయినట్లు గుర్తించారు. వెంటనే హయత్‌నగర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. క్రైమ్ పోలీసులు కేసు నమోదు చేసుకొని సీసీ కెమెరాల ఆధారంగా ఆటోను గుర్తించారు. ఆటో యజమాని భూక్య నాగేశ్వర్‌రావు నుంచి బ్యాగు, అందులోని బంగారు నగలు జత కమ్మలు, జత బ్లాక్‌బిట్స్ చైన్, రెండు లాకెట్ చైన్లు, ఒక పాపిటబిళ్ల, రూ.14 వేలు నగదును తిరిగి బాధితులకు అప్పగించారు. పోలీసుల పనితీరుపై ఆ దంపతులు సంతోషం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలిపారు.

బాధిత దంపతులకు హ్యాండ్‌బ్యాగ్ అప్పగిస్తున్న సీఐ నాగరాజుగౌడ్, క్రైమ్ సిబ్బంది

అక్రమాలకు పాల్పడుతున్నారంటూ బడంగ్‌పేట్ కమిషనర్‌పై కలెక్టర్‌కు ఫిర్యాదు

● విచారణాధికారి నియామకం ● క్షేత్రస్థాయిలో పరిశీలన

బడంగ్‌పేట్,మార్చి 9: బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ సరస్వతి అవినీతి, అక్రమాలకు పాల్పడుతున్నారంటూ నాదర్‌గుల్‌కు చెందిన సాయిబాబా రంగారెడ్డి జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. స్పందించిన కలెక్టర్ వెంటనే విచారణ అధికారిని నియమించి విషయాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ మేరకు ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలన చేపట్టారు. బడంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న నాదర్‌గుల్, ప్రధాన కూడలిలో ఉన్న 1805 గజాల స్థలం వివాదంలో ఉన్నట్లు గుర్తించారు. ఈ స్థలానికి సంబంధించిన వివరాలను సేకరించినట్టు తెలిసింది. ఇద్దరు వ్యక్తుల మధ్య జరిగిన భూ వివాదంలో కమిషనర్ జోక్యం చేసుకున్నట్లు ఆరోపణలున్నాయి. మొదట అక్రమ నిర్మాణాలంటూ మున్సిపల్ అధికారులు 1805 గజాల స్థలంలో నిర్మించిన షెడ్లను తొలగించారు. అనంతరం అదే స్థలంలో మరోసారి నిర్మాణాలు చేపడుతుండగా ఈ విషయాన్ని సాయిబాబా అనే వ్యక్తి కమిషనర్ దృష్టికి తీసుకెళ్లారు. కమిషనర్ నెలల తరబడి పట్టించుకోలేదని ఆరోపించారు. అక్రమ నిర్మాణదారులకు మద్దతు పలుకుతూ వారి వద్ద లంచం తీసుకున్నట్లు సాయిబాబా ఫిర్యాదులో పేర్కొన్నాడు. తన భూమిలో అక్రమ నిర్మాణాలు చేపడుతుంటే కమిషనర్, టౌన్ ప్లానింగ్ అధికారులు పట్టించుకోవడం లేదని కలెక్టర్‌కు ఫిర్యాదు చేశాడు. కాగా కలెక్టర్ నియమించిన విచారణాధికారి టౌన్ ప్లానింగ్ అధికారులతో కలిసి వివాదాస్పదంగా మారిన స్థలాన్ని పరిశీలించినట్లు సమాచారం. ఇదిలా ఉంటే అధికారులు తనకు న్యాయం చేస్తారో లేదోనని కమిషనర్‌పై కోర్టులో కంటెంట్ కూడా వేసినట్లు సాయిబాబా తెలిపారు. అధికారులు న్యాయం చేయకపోతే లోకాయుక్తను ఆశ్రయిస్తానని ఆయన పేర్కొన్నారు.

ఉచిత వైద్య శిబిరాల ఏర్పాటు అభినందనీయం

హయత్‌నగర్, మార్చి 9 : ప్రైవేటు దవాఖాన యాజమాన్యాలు పేదల కోసం ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించడం అభినందనీయమని హయత్‌నగర్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్‌రెడ్డి అన్నారు. ఆదివారం కార్పొరేటర్ నవజీవన్‌రెడ్డి ఆధ్వర్యంలో హయత్‌నగర్‌లోని వార్డు కార్యాలయంలో సుప్రజ ఆసుపత్రి యాజమాన్యం ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసింది. ఈ సందర్భంగా సుమారు 250 మందికి వైద్య పరీక్షలు నిర్వహించిన వైద్యులు అవసరమైన వారికి ఉచితంగా మందులు అందజేశారు. పలువురికి డయాగ్నోస్టిక్ సేవలు, 2డీ ఎకో, ఈసీజీ, జీఆర్‌బీ పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ నవజీవన్‌రెడ్డి మాట్లాడుతూ.. డివిజన్ ప్రజల ఆరోగ్యం కోసం తన వంతుగా కృషి చేస్తానన్నారు. సుప్రజ దవాఖాన మేనేజింగ్ డైరెక్టర్ అజయ్‌కు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

కార్యక్రమంలో హయత్‌నగర్ డివిజన్ అధ్యక్షుడు గంగాని శ్రీను, జీవన్ అన్న మిత్రబృందం సభ్యులు శ్రీధర్‌గౌడ్, శ్రీకరణ్, డివిజన్ ప్రధాన కార్యదర్శి సంఘీ అశోక్, నాయకులు వెంకటేశ్, సురేశ్, నర్సింహారెడ్డి, అరుణ్, బీజేవైఎం డివిజన్ అధ్యక్షుడు ఎర్ర ప్రేమ్ తదితరులు పాల్గొన్నారు.

వైద్య పరీక్షలు చేయించుకుంటున్న కార్పొరేటర్ కళ్లెం నవజీవన్‌రెడ్డి

న్యూరల్ ఏఐతో.. స్మార్ట్ పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్

కొండాపూర్ : మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని మాదాపూర్‌లోని ట్రైడెంట్ హోటల్‌లో న్యూరల్ ఏఐ గవర్నెన్స్ సమ్మిట్ -2025ను ఆదివారం భారత్ లైట్ హౌస్ (బీఎల్ హెచ్) నిర్వహించింది. ప్రజా పరిపాలనను న్యూరల్ ఏఐ గవర్నెన్స్ ఎలా మార్చగలదో, అధికారులు, విధాన నిర్ణేతలు, ఏఐ ఆలోచనా నాయకులు, వ్యవస్థాపకులను సదస్సు ఒకే చోటకు చేర్చింది. భారత్ లైట్ హౌస్ వ్యవస్థాపకుడు, సీఈఓ మోహన్‌కుమార్ కేఆర్, సహ వ్యవస్థాపకురాలు దీప్తి గనుగపెంట ఆధ్వర్యంలో సమ్మిట్ నిర్వహించారు. మోహన్‌కుమార్ మాట్లాడుతూ.. న్యూరల్ ఏఐ గవర్నెన్స్ ప్రభుత్వ కార్యకలాపాలలో సామర్థ్యం, భద్రత, పారదర్శకతను పెంచడానికి ఉపయోగపడుతుందన్నారు. అత్యున్నత ప్రమాణాలతో డేటా భద్రతను కొనసాగిస్తూ, ప్రభుత్వాలకు నిర్ణయాలు తీసుకోవడానికి బలమైన కార్యాచరణను సృష్టించడం తమ లక్ష్యం అన్నారు. ఓపెన్ -సోర్స్ ఎల్ ఎల్ఎంల మాదిరిగా కాకుండా, పరిష్కారాలను ప్రభుత్వ నియంత్రణలో మౌలిక సదుపాయాల్లో ఉన్న డేటాతో పొందవచ్చు అని చెప్పారు. సమావేశంలో ఎంపీ (రాజ్యసభ) అయోధ్య రామిరెడ్డి ఆల్ల, వ్యాపారవేత్త సందీప్, బీసీ దళ్ జాతీయ అధ్యక్షుడు, సామాజిక కార్యకర్త దుండ్ర కుమార స్వామి, సామాజిక వ్యవస్థాపకులు మాలతి జయవేలు, ఐటీఐ హైదరాబాద్ జీఎం గౌరబ్ ధార్ పాల్గొన్నారు.

'ధీర' పుస్తకం ఆవిష్కరణ

రామంతపూర్,మార్చి 9 : జేవీపబ్లికేషన్స్ ప్రచురణకర్త జ్యోతి వలబోజు నిర్వహణలో రూపొందించిన 126 మంది ధీరల కథల 'ధీర' పుస్తకాన్ని ఉప్పల్‌లోని ఐఫోకస్ మిషన్ సుజనాలయలోఆదివారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో జలంధర చంద్రమోహన్, భానుమతి, డా. మంజుల అనగాని, భానుమతి. స్వాతి శ్రీపాద, రచయిత్రి కార్టూనిస్ట్ రమాదేవి, కొండపల్లి నీహారిణి తదితరులు పాల్గొన్నారు.

చింతల్‌లో ప్రభుత్వ స్థలం కబ్జాకు యత్నం!

● మట్టి పోసి చదునుచేస్తున్న కబ్జాదారులు
● అడ్డుకున్న పోలీస్, రెవెన్యూ అధికారులు
● చట్టపరమైన చర్యలు తీసుకోవాలంటున్న స్థానికులు

చింతల్‌లో టెలికాం డిపార్ట్‌మెంట్ స్థలంలో ఆక్రమణదారులు పోసిన మట్టి కుప్పలు

సైదాబాద్, మార్చి 9 : టెలికాం శాఖకు చెందిన ఖాళీ స్థలాన్ని కబ్జా చేసేందుకు కొందరు యత్నిస్తుండగా అధికారులు అడుకున్నారు. ఇందుకు సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి.. ఐఎస్ సదన్ డివిజన్ నీలం రాజశేఖర్‌రెడ్డి నగర్(చింతల్)లో కేంద్ర ప్రభుత్వ టెలికాం డిపార్ట్‌మెంట్‌కు చెందిన ఎనిమిదిన్నర ఎకరాల భూమి ఉన్నది. ఈ స్థలంలో వివిధ జిల్లాల నుంచి వలస వచ్చిన కూలీలు 40 ఏండ్ల క్రితం నుంచి గుడిసెలు వేసుకొని జీవిస్తున్నారు. అయితే గుడిసెలు ఖాళీ చేయాలని టెలికాం అధికారులు గుడిసెవాసులకు నోటిసులు ఇవ్వటంతో, అప్పటి ఉంచి ఈ స్థల వివాదంలో న్యాయస్థానంలో కొనసాగుతుంది. మిగిలిన ఖాళీ స్థలంపై కన్నెసిన కొందరు అక్రమార్కులు భారీ వాహనాల ద్వారా కొంతమేర మట్టి పోసి చదును చేస్తున్నారు. ప్రభుత్వ కార్యాలయాలకు వరుస సెలువులు రావడంతో టెలిఫోన్, రెవెన్యూ, జీహెచ్ఎంసీ అధికారుల దృష్టిలో పడకుండా గుట్టుచప్పుడు కాకుండా భూ అక్రమణ పనుల్లో నిమగ్నమయ్యారు. ఈ విషయాన్ని గమనించిన స్థానికులు శుక్రవారం సైదాబాద్ రెవెన్యూ అధికారులు, పోలీసులకు ఫిర్యాదు చేశారు. వెంటనే స్పందించిన అధికారులు భూఆక్రమణ యత్నాలను అడ్డుకున్నారు. అదేవిధంగా కబ్జాకు గురవుతున్న ప్రదేశాన్ని టెలికాం డిపార్టుమెంట్ అధికారులు సందర్శించి, పరిస్థితులను ఉన్నతాధికారులకు వివరించారు. కేంద్ర ప్రభుత్వ స్థలం కబ్జా కాకుండా ఆక్రమణదారులపై తగిన చర్యలు తీసుకుని, స్థలాన్ని కాపాడాలని స్థానికులు కోరుతున్నారు.

సీఎం సార్.. గురుకుల్‌ను పరిరక్షించండి

సీఎంకు పోస్ట్‌కార్డులు పంపుతున్న గురుకుల విద్యార్థినులు

ఘట్‌కేసర్, మార్చి 9: సీఎం గారు.. మా గురుకుల విద్యాలయాన్ని పరిరక్షించి పూర్వ వైభవం తీసుకొచ్చేందుకు చర్యలు తీసుకోవాలని కోరుతూ ఆ విద్యాలయ పూర్వ విద్యార్థినులు ముఖ్యమంత్రికి రేవంత్‌రెడ్డికి ఆదివారం పోస్ట్ కార్డులు పంపించారు. మాజీ సర్పంచ్ అబ్బసాని యాదగిరి యాదవ్ చేపట్టిన సేవ్ గురుకుల్ ఉత్తరాల ఉద్యమంలో భాగంగా గురుకుల్ విద్యార్థినులు పోస్ట్‌కార్డుల ద్వారా ముఖ్యమంత్రి, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలకు పోస్టుకార్డులను పంపించారు. గురుకులాలపై దృష్టి పెట్టి వాటిలో సౌకర్యాలను మెరుగుపరచాలన్నారు. పోస్ట్‌కార్డులు పంపించిన వారిలో గురుకుల విద్యార్థినులు ఆర్. గిరిజ, ప్రజ్ఞ,పావని, నవ్య సుష్మ పూర్వ విద్యార్థులు కంది ప్రేమ్, కుమార్, ఆంజనేయులు, శశిధర్, ఇమ్ము, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

దళిత బహుజనులకు ఆదర్శప్రాయుడు శ్రీకృష్ణ

రవీంద్రభారతి,మార్చి 9 : ఉస్మానియా యూనివర్సిటీ నుంచి జెనెటిక్స్ విభాగంలో డాక్టరేట్ పట్టా సాధించిన పబ్బతి శ్రీకృష్ణను బషీర్‌బాగ్‌లోని డాక్టర్ అంబేద్కర్ రిసార్ట్స్ కేంద్రంలో ఆదివారం సన్మానించారు. ఈ కార్యక్రమానికి వక్తలుగా ఎస్సీ,ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కని వెంకటయ్య, దళిత బహుజన పార్టీ జాతీయ అధ్యక్షుడు, సుప్రీమ్ కోర్టు న్యాయవాది వడ్లమూరి స్వరూప్, ప్రొఫెసర్ వెంకటదాసు, తదితరులు విచ్చేసి శ్రీకృష్ణను సన్మానించారు. ఈ సందర్భంగా బక్కని వెంకటయ్య మాట్లాడుతూ.. సమాజంలోని సమస్యలపై పోరాటం చేస్తూ జనటిక్ విభాగంలో గుండెపోటు లాంటి గొప్ప అంశాలపైన పీహెచ్‌డీ చేయడం చాలా అద్భుతమన్నారు. వడ్లమూరి కృష్ణస్వరూప్ మాట్లాడుతూ.. పాలమూరు ప్రాంతం పేద ఎస్సీ కుటుంబం నుంచి ఉన్నత చదువులు చదువుకొని యూనివర్సిటీ నుండి డాక్టరేట్ పొందిన పబ్బతి శ్రీకృష్ణను అభినందించారు. శ్రీకృష్ణ దళితబహుజనులకు ఆదర్శప్రాయుడని కొనియాడారు.అనంతరం శ్రీకృష్ణను శాలువాలు, పూలమాలలతో సత్కరించారు. కార్యక్రమంలో దాసరి లక్ష్మణ్, వినయ్, నక్కదేవేందర్‌రావు, సంకిప్రసాద్ పాల్గొన్నారు.

సుభాష్‌చంద్రబోస్ జీవితం విప్లవకారులకు ఆదర్శం

రాయల సుభాష్ చంద్రబోస్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న సీపీఐఎంఎల్ న్యూ డెమోక్రసీ నాయకులు గోవర్ధన్ తదితరులు

ముషీరాబాద్, మార్చి 9: రాయల సుభాష్‌చంద్రబోస్ జీవితం విప్లవ కారులకు స్ఫూర్తిదాయకమని సీపీఐఎంఎల్ న్యూ డెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కె.గోవర్ధన్ అన్నారు. ఆదివారం సుభాష్ చంద్రబోస్ 9వ వర్ధంతి సందర్భంగా విద్యానగర్‌లోని మార్క్స్ భవన్‌లో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1972 ప్రాంతంలో కామ్రేడ్ చంద్ర పుల్లారెడ్డితో కలిసి అడవుల్లోని ఆదివాసీ, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం పోరాడారని గుర్తుచేశారు. భూస్వాముల, ఫారెస్ట్ అధికారుల దాడుల నుంచి గిరిజన ప్రజానీకాన్ని కాపాడుతూ దున్నేవానికే భూమి నినాదంగా భూపోరాటాలను చేశారన్నారు. నూతన ప్రజాస్వామిక విప్లవం ద్వారానే దేశ ప్రజలకు భూమి, భుక్తి, అన్ని రకాల దోపిడీ పీడనల నుంచి విముక్తి లభిస్తున్నదనే ఆశయంతో పోరాటం చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పీఓడబ్ల్యూ జాతీయ నాయకులు ఝాన్సీ, ఐఎఫ్‌టీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు అరుణ, అనూరాధ, శివ బాబు, పీడీఎస్‌యూ జాతీయ నాయకులు మహేష్, గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు మంద నవీన్, ప్రధాన కార్యదర్శి కె.శ్రీనివాస్, గౌతమ్ తదితరులు పాల్గొన్నారు.

సంగీతకు అవార్డు

సికింద్రాబాద్, మార్చి 9: ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం సంబురాలు ఘనంగా జరిగాయి. అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ నిర్వహించిన వీర నారీమణి అవార్డులలో ఉచిత న్యాయ సలహాలు అందిస్తున్న లాయర్ సంగీతకు ప్రియాచౌదరి ఫ్యామిలీ కోచ్, ఫ్యామిలీ కన్సల్టెంట్ చేతుల మీదుగా అవార్డును అందజేశారు. సంగీత మాట్లాడుతూ.. తన సేవలను గుర్తించి అవార్డు ఇవ్వడం సంతోషకరమన్నారు. ప్రస్తుత కాలంలో ప్రతి రంగంలో మహిళలు విజయాఢంకా మోగిస్తున్నారని పేర్కొన్నారు.

విశ్వబ్రాహ్మణులను ఐక్యం చేస్తాం..

ఉప్పల్ నియోజకవర్గంలోని పది డివిజన్ల విశ్వబ్రాహ్మణ సంఘం ప్రతినిధులు

రామంతపూర్,మార్చి9: ఉప్పల్ నియోజకవర్గంలో విశ్వబ్రాహ్మణులను ఒక తాటిపై తీసుకొచ్చేందుకు కృషి చేస్తామని సంఘం ప్రతినిధులు అన్నారు.ఆదివారం విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సంఘం అధ్యక్షుడు వారి కమిటీ కొక్కొండ బ్రహ్మచారి ఆధ్వర్యంలో ఉప్పల్‌లోని పది డివిజన్ల అధ్యక్ష కమిటీలను ఏర్పాటు చేశారు. ముఖ్యఅతిథిలుగా రాష్ట్ర విశ్వ